

### వలస పాలనను తిరిగి రానివ్వం

కడెం, నవంబర్ 28: కాంగ్రెస్ అంటేనే వలసలు, చీకటి రోజులు, బానిస బతుకులు. గత కాంగ్రెస్ పాలనలో మేము పడ్డ గోస చాలు. ఇప్పుడిప్పుడే కేసీఆర్ ప్రభుత్వంతో మాకు మంచి రోజులు వచ్చినయ్. రైతుల గురించి ఏ ప్రభుత్వాలు పట్టించుకొని తరుణంలో మాకు కేసీఆర్ అండగా నిలిచింద్రు. 24 గంటల కరెంట్ ఇస్తూ మా పంటలకు ఢోకా లేకుండా చేస్తున్నడు. అలాంటి కేసీఆర్‌ను కాదని, మమ్మల్ని తిప్పలు పెట్టిన కాంగ్రెస్‌ను తిరిగి తెచ్చుకునే దరిద్రపు బతుకులు మా కొద్దు. కాంగ్రెస్ అంటేనే వలసలు పోయిన పరిస్థితి. బీఆర్ఎస్‌తో తెలంగాణకు వలసలు పెరిగినయి. ఉపాధిని పెంచారు కేసీఆర్. అలాంటి సీఎం ను ఎందుకు కాదనుకుంటం. తెలిసి తెలిసి కాంగ్రెస్ లాంటి కుంపటిని నెత్తిన తెచ్చి పెట్టుకోం.

**-సందే గంగన్న రైతు, పెద్దూర్, కడెం.**



### ధరణి తీసేస్తే దళారీ వ్యవస్థే

ఖానాపూర్, నవంబర్ 28: కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని అంటున్నరు. గిట్లయితే రైతులకు కష్టాలు తప్పవు. కార్యాలయాల్లో అవినీతి పెరిగింది. రైతులకు భూముల విషయంలో బాధలు పోవాలని సీఎం కేసీఆర్ పట్వారీ వ్యవస్థను తీసేసి ధరణి తీసుకువచ్చిండు. మళ్లీ పట్వారీలు వస్తే రైతుల భూ సమస్యలు మొదటికి వస్తాయి. భూ యజమానులకు, కౌలు రైతులకు కొట్లాటలు తప్పవు. రైతులు అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ చెప్పులరిగే వరకు తిరగాలి. చేతులు తడపందే పనులు కావు. ధరణి తీసేస్తే భూ రక్షణ పోయి, భూ సమస్యలు ఎదురవుతాయి. ఇప్పుడైతే ఒక్క రోజులోనే పట్టా మార్పిడితో పాటు పాస్ పుస్తకం కూడాడా చేతికి ఇస్తున్నరు. అందుకే రైతులందరూ ఒక్కటై సీఎం కేసీఆర్‌ను గెలిపించుకోవడం ఖాయం.

**-పెద్ది నర్సయ్య, తర్లపాడు**

# ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్
- ఖానాపూర్, కడెం మండలాల్లో ప్రచారం

ఖానాపూర్, నవంబర్ 28:తనను ఆశీర్వదించి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నిలుపుతానని ఖానాపూర్‌ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. పట్టణంలోని 3, 5, 9 వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో మహిళలు, ప్రజలు డీజే చప్పుళ్లతో, డప్పు వాయిద్యాలతో, మంగళహరతులు, పటాకులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి కొనసాగడానికి కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. ఇతర పార్టీల నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కుడా కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కౌన్సిలర్లు, నాయకులు, వార్డు ప్రజలు, పట్టణ, మండల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



ఖానాపూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిజాన్సన్ నాయక్



పెంబి: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### కడెం మండలంలో..

కడెం, నవంబర్ 28: నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తనదేనని, ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. మండలంలోని పెద్దబెల్లాల్, మొర్రిగూడెం, హరిజనవాడ, లింగాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు, నాయకులు స్వాగతం పలకగా, మహిళలు మంగళహారులతో దీవించారు. అనంతరం అయా గ్రామాల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాదేనని, మంత్రి కేటీఆర్ చొరవతో ఖానాపూర్‌ను మరో సిరిసిల్లగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ఖానాపూర్‌ను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారని, ఖానాపూర్ నియోజకవర్గానికి ఎంతో భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. ఈవీఎం బ్యాలెట్‌లో తనది మొదటి గుర్తు అని, ప్రజలు మొదటి గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచులు రమాదేవి, ఆకుల బాలవ్వ, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు సరళాదేవి, సుద్దాల లక్ష్మి, నాయకులు ఆకుల లచ్చన్న, సురేందర్, సన్నీ, బాలు, వెంకటేశ్, తదితరులున్నారు.

కడెం, నవంబర్ 28: మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి జాన్సన్‌నాయక్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించాలని, నాయకులు కోరారు. రేపు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను గెపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు స్టీఫెన్, సుగుణాకర్, ప్రవీణ్, ఆనంద్ గౌడ్, యేసయ్య, సత్యనారాయణరావు, సుజిత్ రావు, జగన్‌రావు, సుంకే రాజన్న, వినయ్, రాజేందర్, ఆంజనేయులు, సాయి, సత్తన్న, గంగారాజం, ప్రశాంత్, తదితరులున్నారు.



పెంబి: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పైడిపల్లి రవీందర్ రావు

### ఖానాపూర్‌లో..

ఖానాపూర్ టౌన్, నవంబర్28: పట్టణంలోని పదో వార్డులో నాయకులతో కలిసి కౌన్సిలర్ కుర్మ శ్రీను ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి, జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు ఉన్నారు.

ఖానాపూర్ రూరల్, నవంబర్ 28: మండలంలోని మస్కాపూర్, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌కు మహిళలు మంగళ హారతి పట్టి గ్రామాలకు ఆహ్వానించారు. గ్రామాల్లో రోడ్ షో నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

పెంబి, నవంబర్ 28: పెంబి మండలంలోని ఇటిక్యాల తండా, గుమ్మెన గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడిపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పీఏసీఎస్ డైరెక్టర్ సుతారి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు తుర్క మోహన్ రెడ్డి, కొడగంటి నర్సయ్య, బోరె రమేశ్, తుర్క దేవేందర్, గోరి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంతో పాటు మందపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, సుతారి రమేశ్, కొడగంటి నర్సయ్య, దేవేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఇస్మాయిల్, రియాజ్, నరేందర్, మహేందర్, రాజేందర్, గోధూరి సరోజ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు ఓటేయ్యండి

దస్తురాబాద్, నవంబర్ 28: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. గొడిసెర్యాల సర్పంచ్ సిడాం లక్ష్మి, నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## రైతుబంధును ఆపిన పార్టీలను ఓడిద్దాం: పైడిపల్లి

ఖానాపూర్ టౌన్, నవంబర్ 28: రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో పడకుండా అడ్డుపడిన కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఏపీపీఎస్సీ మాజీసభ్యులు పైడిపెల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లడారు. రెండో విడుత రైతుబంధు డబ్బులు మంగళవారం రైతుల ఖాతాల్లో జమచేసేందుకు చర్యలు తీసుకుంటున్న సమయంలో ఎన్నికల సంఘానికి కాంగ్రెస్, బీజేపీ నేతలు ఫిర్యాదు చేయడంతోనే రైతుబంధు నిలిచిపోయిందన్నారు. రైతులకు అన్యాయం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారని ఆరోపించారు. రైతుబంధును అపి అన్నదాత కడుపుపై దెబ్బ కొట్టిన కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కరోనా కష్టకాలంలో సైతం రైతులు ఇబ్బంది పడకూడదనే సకాలంలో రైతుబంధు, రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. జాన్సన్‌నాయక్ గెలిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రకటించారని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి, జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి లక్ష్మణ్ రావు, కౌన్సిలర్ తౌంటి శ్రీను, బావాపూర్ సర్పంచ్ మల్లేశ్, సీనియర్ నాయకులు కొండాడి గంగారావు, కొత్తపల్లి సురేశ్, సతీశ్‌రావు, పుప్పాల మురళి, సింగాపూర్ రాజన్న, బీరయ్య, రాంభీమన్న, శెట్టి సతీశ్,రాజమౌళి, రమేశ్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడిపల్లి రవీందర్ రావు



### కరెంట్ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే..

పెంబి, నవంబర్ 28: గత ప్రభుత్వాల పాలనలో సాగునీరు లేక కరెంట్ సరిగా రాక రైతుల పంటలు ఎండిపోయి అప్పుల పాలయ్యాం. రాత్రి పూట కుటుంబాన్ని వదిలి మోటర్ల కాడ కాపలా కాసిన రోజులు ఇంకా మరువలే. రాత్రుల్లలో పంట పొలాల కాడ పాముల కాటుకు రైతులు మరణించిన ఘటనలు ఎన్నో ఉన్నయి. ఎప్పుడస్తుందో, ఎప్పుడుపోతుందో తెలియని కరెంట్‌తో నానా అవస్తలు పడ్డాం. కేసీఆర్ సీఎం కాగానే రైతుల కష్టాలు మాయమయ్యాయి. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే. కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు అంటూ పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నరు. ఇంత చేసిన సీఎం కేసీఆర్‌కే మా మద్దతు.

**-కొత్తపల్లి నర్సయ్య, రైతు, మందపల్లి**



### ధరణి తీసేస్తే దళారులదే రాజ్యం

పెంబి, నవంబర్ 28: సీఎం కేసీఆర్ రైతుల మేలు కోసం ధరణి పోర్టల్‌తో భూములకు భద్రత కల్పించిండు. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తమంటున్నది. ధరణి తీసేస్తే రైతులు మళ్ల ఆగమాగం కావడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్వారీ వ్యవస్థలో దొంగ రిజిస్ట్రేషన్లు చేసింద్రు. నాడు రిజిస్ట్రేషన్ అయినంక ఎండ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినంక మ్యూటేషన్ చేస్తుండే. నేడు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒక్క రోజులోనే అయిపోతున్నది. ధరణి పోర్టల్‌తో దళారుల బెడద పూర్తిగా పోయింది. ఇంత మంచి ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామనడం అవివేకానికి నిదర్శనం. ధరణితోనే రైతులకు మేలు. ధరణి కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ సీఎం కావాల్సిందే.

**-బనావత్ రూప్‌సింగ్, రైతు, లోతోర్యతండా**